

సూర్య
www.suryaa.com

# ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

ఆదివారం, 29 జూన్ 2025

8 పేజీలు


# ఏటిగట్టు పటిష్ట పరచిన ఘనత టిడిపిదే

**- మంత్రి డా.నిమ్మల రామానాయుడు**

**- రూ.95.60 లక్షలతో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు**





**యలమంచిలి, మేజర్‌న్యూస్:** మండలంలోని కంచు స్తంభం పాలెం కంచు నుండి బాడవ గ్రామం వరకు బలహీనంగా ఉన్న వశిష్ట గోదావరి నది పక్కనున్న ఏటిగట్టును పటిష్టపరచిన ఘనత టిడిపిదేనని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. మండలంలోని శిరగాల పల్లి గ్రామంలో శనివారం పలు అభివృద్ధి పనులకు మంత్రి నిమ్మల శ్రీకారం చుట్టారు. శిరగాలపల్లి రహదారి మలుపులో ఎంజీఎన్ఆర్ఇజిఎస్, పిఆర్ నిధులు రూ.10 లక్షల తో నిర్మించిన సీసీ రోడ్డును డ్రైన్‌ను ప్రారంభించారు. అలాగే గ్రామంలోని అరుంధతియ పేటలో రూ.10లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, డ్రైన్ కు మంత్రి ప్రారంభోత్సవం చేశారు. గ్రామంలో స్వచ్ఛమైన మంచినీటిని అందించేందుకు జలజీవన్ మిషన్ నిధులు 75.60లక్షలుతో చేపట్టనున్న మంచినీటి పథకంపనులకు శంకుస్థాపనచేశారు. అనంతరం శిరగాలపల్లి గ్రామంలో టిడిపి మండల అధ్యక్షులు మామిడిశెట్టి పెద్దిరాజు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ కేవలం

- తరువాయి 2లో..



# ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరులోని కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల గోడౌన్‌నుశనివారం జిల్లాకలెక్టర్ కె.వెట్రిసెల్వి తనిఖీ చేశారు. ఈవిఎం గోడౌన్ వద్ద సిసి కెమేరాలతో చేసిన భద్రతా ఏర్పాట్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవిఎం యంత్రాలు బి.యులు, సియులు, వివిప్యాట్‌లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను పరిశించిన అనంతరం పరిశీలన రిజిస్టర్‌లో కలెక్టర్ సంతకం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్ తనిఖిలో భాగంగా ఈవిఎం గోడౌన్‌కు వేసిన భద్రతా సీళ్లు, సిసి కెమెరాలు పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు,మొదలైనవి పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతీయ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవిఎం గోడౌన్‌కు పటిష్టభద్రత కల్పించామన్నారు. ఎప్పటికప్పుడు గౌడౌన్ క్షుణంగా తనిఖీ చేసి ఎన్నికల సంఘానికి నివేదిక పంపిస్తున్నామని తెలిపారు. ఈవిఎం గోడౌన్

- తరువాయి 2లో..

# భీమవరం ఏఆర్‌కెఆర్ మున్సిపల్ హైస్కూల్ ఆకస్మిక తనిఖీ

**మధ్యాహ్న భోజన పథకం మెనూ వివరాలపై ఆరా**

**విద్యార్థులు వినియోగించే టాయిలెట్ పరిశీ లించిన జెసి**





**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరం పట్టణం నాలుగువ వార్డులో ఉన్న అల్లూరి రామకృష్ణ రాజు మున్సిపల్ హైస్కూల్ (ఏఆర్‌కెఆర్) శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు వండి పెట్టే కిచెన్‌రూమ్‌ను, పరిసరాలను పరిశీలించారు. రాగి జావా తయారు ఎలా చేస్తున్నారు, ఈరోజు మెనూ ఏమిటి మెనూ ప్రకారం అన్ని కరెక్ట్‌గా చేస్తున్నారా రైసుసరైన పరిమాణంలో కొలిచి వేస్తున్నారా వెయిటింగ్‌మిషన్లు, ఉపయోగిస్తు న్నారా అని పలు ఆరాలు తీశారు. పిల్లలకు పెట్టే ఆహారంలో ఎటువంటి అవకతవకులు జరిగిన

- తరువాయి 2లో..

# ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలి

**జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి**





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక విధానం ద్వారా జిల్లాలో వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ,2024 ద్వారా బయో ఇంధన ప్లాంట్ల ఏర్పాటు చేసే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో శనివారం జిల్లా పారిశ్రామిక,ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో పెట్టుబడులకు,ఉద్యోగ అవకాశాలకు ఎంతో అవకాశం ఉన్న ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీపాలసీ, 2024 ద్వారాబయోఇంధన ప్లాంట్ల(బయోఇథనాల్, బయోడీజిల్, బయో-సిఎన్‌జి కంప్రెస్డ్ బయో గ్యాస్(సిబిజి), మొదలైనవి) స్థాపనకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏలూరు జిల్లాను స్వచ్ఛమైన బయోఇంధన కేంద్రంగా మార్చడానికి, జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందన్నారు. వాటితో పాటు మామిడి, తదితర ఉద్యానవన పంటలతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు సత్వరచర్యలు తీసుకోవాలని, పరిశ్రమలఏర్పాటుకు రాష్ట్రఅందిస్తున్న రాయితీలు, ప్రోత్సాహాన్ని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకుఅవగాహన కలిగించేందుకు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో

- తరువాయి 2లో..

# భార్యపై ద్వేషంతో కుమార్తెపై కత్తితో దాడి

**- గొంతు కోసుకొని తాను ఆత్మహత్యాయత్నం**





**లింగపాలెం,మేజర్‌న్యూస్:** మానవసంబంధాలు కనుమరు గవుతున్నాయి అనడానికి ఈ ఘటనే ఉదాహరణ. లింగపాలెం మండలం ధర్మాజీగూడెం కాటమరెడ్డి పల్లికి చెందిన గంట రాధాకృష్ణ గంట శాంత కుమారికి వివాహం జరిగింది వీరికి పల్లవి, ప్రిన్సిఅనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్యాభర్తల మధ్యగతకొంతకాలంగా వివాదం కొనసాగుతుంది. దీంతో భార్య పెద్ద కుమార్తెను తీసుకునిపుట్టింటికి వెళ్ళిపోయింది. చిన్న కుమార్తెతో కలిసి ఉంటున్న రాధాకృష్ణ భార్యపై ఉన్న ద్వేషంతో తన ఐదేళ్ల కుమార్తెపై పొగాకు కత్తితో దాడి చేసి హత్య చేసేందుకు ప్రయత్నించాడు. అలాగే తాను ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐవెంకన్నవివరాలు సేకరిస్తున్నారు. అదేసమయంలో అక్కడ అందుబాటులో ఉన్న చింతల పూడి సీఐ క్రాంతి కుమార్ ప్రిన్సిని చికిత్స నిమిత్తం తనపోలీస్ వాహనంలో ఏలూరు సర్వేజనాస్పత్రికి తరలించారు.

# భీమవరం ఏఆర్‌కెఆర్ మున్సిపల్ హైస్కూల్ ఆకస్మిక తనిఖీ

మొదటిపేజి తరువాయి

ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కిచెన్ రూమ్ ఎప్పుడు పరిశుభ్రంగా ఉండాలని, కీటకాలు ఏమీ రాకుండా కిటికీలకు మెస్ వేయించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎక్కడపడితే అక్కడ కోడిగుడ్లు అట్టలు, అట్టపెట్టెలు, చెత్త పారవేయకుండా ఒకచోట ఉంచాలని స్కూలు ఆవరణ అంతా పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలనిసిబ్బందిని ఆదేశించారు. టాయిలెట్ రూములను పరిశీలించి వాటిలో పైపులు పగిలి ఉండటం నీళ్లు సరిగారాకపోవడం గమనించి వెంటనే రిపేరు చేయించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరు పట్టిని పరిశీలించారు. 6మంది ఉపాధ్యాయులు రాకపోవడం గమనించి ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులను వివరణ అడుగుగా సెలవు పెట్టారని అన్నారు. ఆరుగురు ఒకేసారి సెలవుకు కారణాలు తెలపాలని అన్నారు. విద్యార్థులు కూడా ఎక్కువగా ఆఫ్ సెంట్ ఉండటానికి కారణాలను చెప్పాలని ఉపాధ్యాయులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు క్లాస్ రూమ్‌కి వెళ్లి పిల్లలతో మాట్లాడారు ఎలా చదువుతున్నారు. ఉపాధ్యాయులు పాఠాలు ఎలా చెప్పు చున్నారా అని ఆరా తీశారు. కొద్దిసేపు పిల్లలతో ముచ్చటించారు. కిరణజన్య సంయోగా క్రియ సైన్స్ పాఠమును జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, విద్యార్థులకు స్వయంగా బోధించారు. విద్యార్థులు ఇష్టముగా చదువుకొని మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. స్కూలు ఆవరణ అంతా క్లీన్ %d% గ్రీన్ గా ఉండాలని ఎక్కడ ఎటువంటి చెత్త లేకుండా ఆహ్లాదకరంగా ఉండేలా తీర్చిదిద్ది, ఫోటోలు తీసి రిపోర్ట్ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డిఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులను, సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంలో డిప్యూటీ డీఈవో ఎం.రమేష్, ఎంఈఓ-1 ఎన్.శ్రీనివాసరావు, ఎంఈఓ -2 వేంద్ర వెంకటేశ్వరరావు, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాము,తహసిల్దార్ రావి రాంబాబు, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

# గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రజా ప్రతినిధులతో డిఆర్ఓ సమీక్ష



భీమవరం,మేజర్‌న్యూస్:కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు అనుసరించి 2025 ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి చదలవాడ నాగరాణి ఆదేశాలు అనుసరించి శనివారం జిల్లా కలెక్టరేట్ డిఆర్ఓ ఛాంబర్ లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులతో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత సంవత్సర కాలంలో వాటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా కొత్త ఓటర్లను నమోదు చేయటం, ఓటర్ జాబితాలో సవరణ చేయడం వంటివి చేపట్టటం జరుగుతుందని రాజకీయ పార్టీలు సహకారం అందించాలని కోరారు. కొత్త ఓటర్లు నమోదు, ఓటర్ల జాబితాలో సవరణలు మార్పులు చేయుట, చనిపోయిన వారి పేర్లను శాశ్వతముగా తొలగించుట, ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి పేర్లను తొలగింపు, చిరునామా మార్పు తప్పులను సరిదిద్దడం వంటివి తమ దృష్టికి తీసుకురావాలని వివరించారు. అదేవిధంగా పోలింగ్ స్టేషన్ లో మౌలిక సదుపాయాలు, ఎలక్ట్రోరల రోల్స్ ప్యూరిఫికేషన్ విషయంలో అన్ని రాజకీయ పార్టీల సహకారం అందించాలని, ఎలక్షన్ సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న తెలపాలని కోరారు. ఈ సంవత్సర కాలంలో ఫారం-6 లో కొత్తగా దరఖాస్తు చేసుకున్న ఓటర్లు 6,873 గాను 478 దరఖాస్తులు రిజెక్ట్ చేయగా 6,187 ఆమోదించడం జరిగిందని, 208 పెండింగ్ లో ఉన్నవని అన్నారు. ఫారం 6 -ఏ లో ఎన్ ఆర్ ఐ లు ఇద్దరు దరఖాస్తు చేసుకోగా రెండు ఆమోదించడం జరిగిందన్నారు. ఓటర్లు లిస్టు నుండి తొలగింపు ఫారం 7 లో 1,191 దరఖాస్తులకు 909 రిజెక్ట్ చేయగా 10,108 ఆమోదించగా 174 పెండింగ్ ఉన్నాయని అన్నారు. ఓటర్లు మార్పులు చేర్పులకు సంబంధించి ఫారం-8లో 15,735 దరఖాస్తులుగాను 518 రిజెక్ట్ చేయగా 14,788 ఆమోదించగా 430 పెండింగ్ ఉన్నాయన్నారు. జిల్లాలో 18 -19 సంవత్సరములు మధ్య వయసుగల ఓటర్లు 19,974 మంది 20-29 సంవత్సరములు వయసుగల వారు 2,51,672 మంది 30-39 మధ్య వయసు గలవారు 3,70,354 మంది 40 - 49 మధ్య వయసుగల వారు 3,3,902 మంది 50-59 మధ్య వయసు గలవారు 2,47,260 మంది 60-69 మధ్య వయసుగల వారు 1,54,548 మంది 70-79 మధ్య వయసు గలవారు 70,769 మంది 80o వయసు ఉన్నవారు 24659 మంది ఉన్నారన్నారు. వీరిలో పురుషులు 7,20,684 మంది, స్త్రీలు 7,50,377 మంది, థర్డ్ జెండర్స్ 77 మంది మొత్తం జిల్లాలో ఓటర్లు 14,71,138 గా ఉన్నారని డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు వివరించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎలక్షన్ సూపరిండెంట్ మద్రాపు సన్యాసిరావు, ఐఎన్‌సిప్రతినిధిటి. వంశి శ్రీనివాసరెడ్డి,జనసేనపార్టీప్రతినిధి బి.జయశివ, బిఎస్‌పి పార్టీ ప్రతినిధి ఎం.రత్నరాజు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర గ్రంధాలయ నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి



ఏలూరు,మేజర్‌న్యూస్ : ఏలూరులోని జిల్లా కేంద్ర గ్రంథాలయానికి నూతన భవన నిర్మాణానికి అవసరమైన ప్రతి పాదనలు రూపొందించి, గ్రంథాలయ సంస్థల డైరెక్టర్ వారి అనుమతిని తీసుకుని నిర్మాణ పనులు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇంచార్జ్ పి.ధాత్రిరెడ్డి గ్రంథాలయ సంస్థ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం జిల్లా కేంద్ర గ్రంథాలయం సర్వసభ్య సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జేసీ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ఏలూరులోని జిల్లా కేంద్ర గ్రంథాలయ భవనం శిధిలావస్థలో ప్రమాద స్థితిలో ఉన్న కారణంగా ఆ భవనం స్థానంలో కొత్త భవనం నిర్మాణానికి నిబంధనల ననుసరించి గ్రంథాలయ సంస్థల డైరెక్టర్ అనుమతి మేరకు నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రంథాయాలలో అవసరమైన పుస్తకాలు, గ్రంథాలయానికి వచ్చే చదువరులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. శాఖగ్రంథాలయాల్లో సిబ్బంది పనిచేసిన కాలంలో పోయిన పుస్తకాల నగదును ఉద్యోగులనుండి రికవరీ చేయాలనీ ఆదేశించారు. స్థానిక సంస్థలు,వివిధ సంస్థల నుండి గ్రంధాయాల సెస్సు బకాయిలను వసూలు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థకు సంబంధించిన ఖర్చులపై సమీక్షించారు. ఈ సమావేశంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎమ్.శేఖర్ బాబు, జిల్లా పంచాయితీ అధికారి కె.అనురాధ, వయోజనవిద్య ఉపసంచాలకులు ప్రభాకర్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి యు. సురేంద్రనాథ్, జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ,సీనియర్ అసిస్టెంట్ అర్.వెంక టేశ్వరరావు, కార్యాలయంసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బిషప్‌ల ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే 'బడేటి'





ఏలూరు ,మేజర్ న్యూస్ : ఏలూరు బిషప్ హౌస్ నందు నల్గొండ జిల్లా పీఠాధిపతులు ధమన్ ఏలూరు విచ్చేసిన సందర్భంగా బిషప్ హౌస్ లో వారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులుబడేటి రాధాకృష్ణయ్య (చంటి). ఈ కార్యక్రమంలో ఏలూరు బిషప్ జయరావు పొలిమేర తదితరులు ఉన్నారు.

# ఏటిగట్టు పరిష్ఠ పరచిన ఘనత టిడిపిదే

మొదటిపేజి తరువాయి

10 నెలల కాలంలోనే రూ.16 కోట్ల నిధులతో బలహీనంగా నున్న ఏటిగట్టును పటిష్ఠ పరిచామ న్నారు.గత వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అధ్వానంగా తయారు చేశారన్నారు. ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి సంక్షేమ నిధులను పక్క దారి మళ్లించి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవస్తం చేసిన ఆర్థిక నేరగాడు జగన్ అన్నారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో అందిన కాడికి అన్ని చోట్ల దోచేసి రాష్ట్రాన్ని అప్పులుపాలు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డి దేనన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి అంటూ వైసిపి నేతల బృందంగవర్నర్‌కి ఇచ్చిన ఫిర్యాదు పత్రంఈ శతాబ్దపు విడ్డూరమన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదన్నారు. 2014 -19 లోనే కోట్లాది రూపాయలు నిధులు తెచ్చి పాలకొల్లు నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించామన్నారు. 2019కి ముందు తనపై ఒక్క కేసు కూడా లేదన్నారు. అయితే వైసిపి ప్రభుత్వం తనపై 25 కేసులుఅక్రమంగా బనాయించిందన్నారు. విజయవాడకోర్టుకు హాజర వుతూ ఆకేసులు వలన తిప్పలు తప్పడం లేదన్నారు.అయితే బైబిల్ గ్రంథంలో ఒకమాట ఉందని తనను తానుతగ్గించుకున్నవాడే హెచ్చించ బడును అనే మాట తనను ఎంతో ఆకర్షించిందన్నారు.శిరగాలపల్లి గ్రామం అంటే తనకు ఎంతో ఇష్టం అన్నారు. పార్టీ బలోపేతానికి ఈ గ్రామం వెన్నుదన్నుగా ఉందన్నారు.అనంతరం మంత్రి సమక్షంలో గ్రామానికి చెందిన చిలుకూరి బాలాజీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ దురద సరిగాలపల్లి గ్రామ ప్రజలు డాక్టర్ నిమ్మల రామానాయుడు కి అడుగడుగునా నీరాజనాలు పలికారు. నుదుటన తిలకం దిద్దారు. గ్రామ పెద్దలు మహిళలు, యువతీ యువకులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పాలకొల్లు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కోడి విజయభాస్కరరావు,బోనం నాని,అరిమిల్లిరామ శ్రీనివాస్, మాత రత్నరాజు, బొప్పన హరికిషోర్,తాళ్ల నాగరాజు,పీతల శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు చిట్టూరి సీతారాముడు, తదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మొదటిపేజి తరువాయి

వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లారెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, కలెక్టరేట్ సూపరింటెం డెంట్ చల్లన్న దొర ,రాజకీయ పార్టీల ప్రతినిధులు యు.బాలానందం (టి.డి.పి),ఏ.రతన్ కాంత్(బిఎస్పి)నెరుసు నెలరాజు(బిజెపి),పి. ఆదిశేషు (సిపి ఎం),ఎస్. బాబు ప్రసాద్, (ఐఎన్ సి), వి.స్టాన్లీ బాబు(వై ఎస్ ఆర్ సిపి),కలెక్టరేట్ ఎన్నికల విభాగంసిబ్బంది రాధా కృష్ణ, ఉన్నారు.

# ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలి

మొదటిపేజి తరువాయి

112 పరిశ్రమలకు సింగిల్ విండో ద్వారా అనుమతులు జిల్లాలో పరిశ్రమల స్థాపనకు దరఖాస్తు చేసుకున్న173 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సంబంధించి 112 దరఖాస్తులకు సింగిల్ విండో ద్వారా అనుమతులు మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ చెప్పారు.మరో 61దరఖాస్తులు పరిశీలన దశలో ఉన్నాయని,వాటిలో నిబంధనల మేరకు ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 14 పరిశ్రమల యూనిట్లకు వడ్డీ,విద్యుత్, సేల్స్ టాక్స్ రాయితీల కింద 3 కోట్ల 44 లక్షల 96వేల రూపాయలు రాయితీలుగా అందిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు .ప్రధానమంత్రి ఉపాధిహామీ పథకం పిఎం.విశ్వకర్మ,తదితర పథకాల అమలును సమీక్షించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ జోనల్ మేనేజర్ బాబ్జి,ఉద్యానవన శాఖ డిడి రామ్మోహన్, లీడ్ బ్యాంకు మేనేజర్ నీలాద్రి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి జితేంద్ర, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రేషన్ సరుకుల పంపిణీ సకాలంలో పూర్తి చేయాలి



జెసి ధాత్రి రెడ్డి



పెదవేగి,మేజర్‌న్యూస్ : రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులను పంపిణీని నిర్దేశించిన సమయంలోగా నూరు శాతం పూర్తి చేయాలనీ జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి ఆదేశించారు. పెదవేగి మండలం కొప్పాక గ్రామంలోని రేషన్ షాపును శనివారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్ షాపులో జులై నెలకు పంపిణీ నిమిత్తం తరలించిన సరుకుల నిల్వలను రిజిస్టర్ ప్రకారం ఉన్నాయా అనే విషయాన్నీ పరిశీలించారు. అనంతరం గ్రామంలోని పలువురు ఇళ్లకు వెళ్లి రేషన్ సరుకుల పంపిణీ విధానం గురించి, ఏమైనా ఫిర్యాదులు ఉన్నాయని అని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేసీ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ జులై నెలలో పంపిణీ నిమిత్తం సరుకులను అన్ని రేషన్ షాపులకు తరలించడం జరిగిందని, జులై,1వ తేదీ ఉదయం నుండే సరుకుల పంపిణీని ప్రారంభించాలన్నారు. 15 వతేదీ వరకు రేషన్ సరుకులను పంపిణీ చేయాలనీ, మొదటి 5 రోజులలోనే 80 శాతానికి పైగా సరుకులను పంపిణీ చేయాలన్నారు. 65 సంవత్సరాలు వయస్సు దాటి కదలలేని వయోవృద్దులకు, విభిన్న ప్రతిభావంతులకు వారి ఇంటివద్దకు వెళ్లి రేషన్ సరుకులను అందించాలన్నారు. ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు లేకుండా రేషన్ డీలర్లు సరుకులు రైస్ కార్డుదారులకు సరుకులను పంపిణీ చేయాలనీ, ఫిర్యాదు వస్తే విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని జేసీ ధాత్రిరెడ్డి హెచ్చరించారు.జేసీ వెంట ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, తహసీల్దార్ భ్రమరాంబ, రెవిన్యూ, పౌర సరఫరాల శాఖ సిబంది పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారిగా బి.దేవి స్వరూప



పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :పెనుమంట్ర మండల వ్యవసాయ అధికారిగా బి.దేవి స్వరూప నియమితులయ్యారు. ఈనెల ప్రారంభంలో ఇక్కడ రెండేళ్లకు పైగా పని చేసిన అడబాల జ్యోషిలా బదిలీపై నరసాపురం వెళ్ళగా,భీమవరం రూరల్ మండలం వ్యవసాయ విస్తరణఅధికారి (వి.ఈ.ఓ)గా పనిచేసిన దేవీ స్వరూప పెనుమంట్ర మండల వ్యవసాయ అధికారిగా పదోన్నతి పొంది శనివారం ఇక్కడ విధుల్లో చేరారు.ఆమెకు వ్యవసాయ శాఖసిబ్బంది,స్థానిక రైతులు అభినందించారు. మండలంలోని వ్యవసాయశాఖ ద్వారా వ్యవసాయానికి, రైతులకు సేవలుఅందేలావిధులు నిర్వహిస్తానని ఆమె పేర్కొన్నారు.

## రావిపాడు ఎలిమెంటరీ స్కూల్లో నోట్ పుస్తకాలు పంపిణీ



పోదూరు, మేజర్‌న్యూస్:మండలం రావిపాడు గ్రామంలో గల ఎలిమెంటరీ స్కూల్లోని విద్యార్థులకు పెచ్చెట్టి చలపతిరావు, సతీసమేతంగా నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు, విద్య తోనే అభివృద్ధి చెందగలరని ఈకార్యక్రమం చేపట్టినట్లు తెలియ పర్చినారు.ఈకార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడి చలపతిరావు దంపతులను అభినందించారు. పెన్మత్సరామభద్ర రాజు,స్వర్ణ సింగ్ గారు,రంగరాజుగ, వీరా మల్లికార్జునుడు, పిచ్చేటి నాగేంద్ర వరప్రసాద్, ప్రాజ్ఞుందర్రావుగారు,పాల్గొన్నారు.

## ఆగిరిపల్లి పిహెచ్‌సి సందర్శించిన డా॥శోబా

ఆగిరిపల్లి, మేజర్‌న్యూస్:సెషన్ డియో డా.శోబా శనివారం ఆగిరిపల్లి ప్రభుత్వ వైద్యశాలనుసందర్శించారు.ఈ సందర్భంగా సిబ్బంది హాజరు, ఒపీ ఫార్మసీ, కోల్డ్ చైన్ సిస్టమ్స్ పరిశీలించారు.రోగులతో మాట్లాడి వారి వద్ద నుండి కొంత సమాచారం తీసుకున్నారు. సిబ్బందిల ప్రాముఖ్యతకు సంబంధించి కొన్ని విలువైన సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ రోగులతో సమయ స్ఫూర్తి ఉండాలని,రోగి సంరక్షణ, సంతృప్తిగా ఉండేవిధముగాచూడాలని,ఎఎన్‌సి సంరక్షణ, రోగనిరోధక సేవలు పిహెచ్‌సి పారిశుధ్యం సమయం లో నివేదికల అనంతరం అప్‌లోడ్ సమయంలో స్టాఫ్ యూనిఫాం,పిహెచ్‌సి డెలివరీలమెరుగుదల తదితర విషయాలు సిబ్బందితో సమీక్షించారు. ఆగిరిపల్లి 1ఏ డబ్ల్యు సి హరిజానాడాలో ఇమ్యునైజేషన్ సెషన్‌ను కూడా సందర్శించారు.పారిశుధ్యం –సెషన్ సైట్‌లో సిబ్బందికి సామర్థ్యం పెంపొందించడానికిఇచ్చినవిలువైన ఇన్‌పుట్ లు,సెషన్ నిర్వహించారు.ఈకార్యక్రమంలో వైద్యధికారులు, ఆశా వర్కర్స్, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె



నరసాపురం, మేజర్‌న్యూస్ : మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం దీక్షలు చేస్తున్న విషయం తెలిసిందే. సమ్మె కొనసాగిస్తూనే ఇప్పటివరకు అత్యవసర సర్వీసు లైన తాగునీరు, వీధిలైట్లు నిర్వహణలో పాల్గొనేవారు. రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు శనివారం రాత్రి నుండి వీధిలైట్లు నిర్వహణ, తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు జేఏసీ ప్రకటించింది.

శనివారం దీక్షా శిబిరం నుండి ప్రకటన చేశారు. తప్పనిసరి పరిస్థితులలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పట్టణ ప్రజలు తమ ఉద్యమానికి సహకరించాలని కార్మికుల కోరారు. ఎన్నో ఏళ్లుగా అతి తక్కువ జీతాలతో పనిచేస్తున్నామని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు.

## ప్యాచ్ వర్క్ చేశారు మరి గుంతల మాటేమిటి?



పెంటపాడు/తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:తాడేపల్లిగూడెం నియోజక వర్గంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత రహదారులకు మరమ్మతులు చేయడం మొదలుపెట్టారు. గడిచిన సంవత్సర కాలంలో పలుచోట్ల మరమ్మత్తులు చేశారు. పలుచోట్ల శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా రహదారులు నిర్మించారు. గత కొంతకాలంగా విస్తారంగా వర్షాలు పడడంతో వేసిన ప్యాచ్ వర్క్ లన్ని పాడైపోతూ వస్తున్నాయి. సిమెంటు రహదారులు వద్ద సిమెంటుతో ప్యాచ్ వర్క్ అయితే పూర్తి చేసుకుంటూ వస్తున్నారు. తారు వేసిన రహదారులు ఉన్న వద్ద గత కొంతకాలంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్నాయి. అవి మరింత పెద్దవి గుంతలుగా మారుతున్నాయి. రహదారులపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన గత పాలకులు ఓటమి చవి చూడడం నూతనంగా ఏర్పాటు అయిన కూటమి ప్రభుత్వం రహదారులు పూర్తిస్థాయిలో వేసేవిషయంలో నిధులలేమితో కొట్టుమిట్టాడు తున్నారు. పలు ప్రాంతాల్లో పీ ఫోర్ పథకాలు అమలవుతున్న ప్పటికిని పలుచోట్ల నిధులు లేనితో అభివృద్ధి కొంటుపడుతుందని ప్రజలు భావిస్తున్నారు. పట్టణాల్లో సైతం గత కొంతకాలంగా సిమెంటు రహదారులపై చిన్నచిన్న మరమ్మత్తులను చేస్తున్నారు. కానీ ప్రధానరహదారుల నిర్మాణం విషయంలో పూర్తిస్థాయిలో ప్రభుత్వందృష్టి పెట్టాలని ప్రజలు భావిస్తున్నారు.

# ప్రధాని మోదీ అభివృద్ధిని ఇంటింటా తెలియజేయాలి



తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్: కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం పదకొండేళ్ల సుపరిపాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తెలియజెప్పాలని బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. తాడేపల్లిగూడెం పట్టణ బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదపోలు వీర రాఘవులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ పదకొండేళ్ల పరిపాలనలో దేశం అన్నిరంగాల్లోఅభివృద్ధిని చెందిందన్నారు. నరేంద్ర మోడీ సూపరిపాలన వికసిత్ భారత్ కరపత్రాలను ప్రతి ఇంటికి పంచి మోడీ ప్రభుత్వ అభివృద్ధి ని వివరించాలని కోరారు. ఓ బిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అయినం బాలకృష్ణ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా దేశం అభివృద్ధినిసాధించిదని తెలిపారు.దేశంలో ప్రజలందరికి ఉపయోగపడేలా అనేకపథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని వివరించారు. బిజెపి కార్యకర్తలు తమ ఆవాసాల్లో కరపత్రాలను పంచాలని సూచించారు. పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రభుత్వ చేసిన అభివృద్ధిపై ముద్రించిన కరపత్రాలను స్థానిక నాయకులు కార్యకర్తలు తమ నివాస పరిసర ప్రాంతాల్లో ఇంటింటికి పంపిణి చేయాలనీ కోరారు. ఈనెల 30వ తేదీన ఎమర్జెన్సీ బ్లాక్‌డే కార్యక్రమం పట్టణకమిటీఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.దీనికిసంబంధించి సమయం,వేదిక వివరాలను తెలియజేస్తామని చెప్పారు. బిజెపి తాడేపల్లిగూడెంనియోజకవర్గం కన్వీనర్ ఈతకోట తాతాజీ, నరేంద్ర మోడీ సుపరిపాలన కు సంబంధించిన కరపత్రాలను ఇంచార్జీలకు అందజేశారు. ఇంటింటా పంపిణి నిమిత్తం వివిధ వార్డుల ఇంచార్జీలు, నాయకులకు కరపత్రాలను అందజేసి,నరేంద్రమోడీ ప్రభుత్వం గత పదకొండేళ్ల లో చేసిన అభివృద్ధిని ఇంటింటా కరపత్రాలు పంపిణీచేసి తెలియజేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమం లో బిజెపి ఉపాధ్యక్షులు లచ్చిరెడ్డి సత్యనారాయణ, మాదాసు సత్యవాణి, ప్రధాన కార్యదర్శులు చిట్యాల రాంబాబు, గరగా ప్రసాద్, కార్యదర్శులు తుమరాడ చిన్నా, కసిరెడ్డి నాగదుర్గ,అయినపర్తి శ్రీనివాస్,ఎస్వీరంగారావు, కోశాధికారి యార్లాల సూరిబాబు, మహిళామోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నేటి వెంకట లక్ష్మి, యువ మోర్చా జిల్లా కార్యదర్శి పత్స గోపాలకృష్ణ, గోకా మహాలక్ష్మి, పంజా బసవన్న, కంచెర్ల రాజా, నీలం రమణ, తదితరులు పాల్గొన్నారు.

# చట్టాన్ని ఎవరూ ఉల్లంఘించినా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలి





ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**పెదవేగి,మేజర్‌న్యూస్** :ఇటీవల పెదవేగి మండలం విజయిరాయి గ్రామం వద్ద కొందరు యువకులు టిడిపి నాయకుడు పెనుబోయిన మహేష్ యాదవ్ పై దాడి చేసిన ఘటన అందరికీ విదితమే.అయితే ఆ ఘటనలో పాల్గొన్న రాయన్నపాలెం గ్రామానికి చెందిన కొందరు యువకులు తమ తప్పును క్షమించాలని కోరుతూ రాయన్నపాలెం గ్రామ పెద్దలతో కలిసి దెందులూరు గ్రామ బైపాస్ వద్దగల దాబా వద్దకు వచ్చి దాడిలో గాయపడిన పెనుబోయిన మహేష్ యాదవ్ తో చర్చించే ప్రయత్నం చేశారు. అయితే ఆ సమయంలో అక్కడే ఉన్న కొందరు వ్యక్తులు రాయన పాలెం గ్రామానికి చెందిన వ్యక్తులతో వాగ్వాదం చేయగా ఇరువర్గాల మధ్య వివాదం జరిగింది. ఈ నేపథ్యంలో రాయనపాలెం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు గాయపడ్డారు.ఘటన సమాచారం అందుకున్న ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ హుటాహుటిన దెందులూరు లోని ఘటన ప్రాంతానికి చేరుకుని గాయపడిన రాయన్నపాలెం యువకులను ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందించేలా వైద్యులతో సంప్రదించారు. అనంతరం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సైతం గాయపడిన యువకులను పరామర్శించారు. గ్రామ పెద్దలతో మాట్లాడుతూ రాయన్న పాలెం యువకుల పట్ల జరిగిన దాడికి తాను ఎంతగానో చింతిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ సిబ్బందితో చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ చట్టాన్ని ఎవరు అతిక్రమించినా కూడా ఎవరిని కూడా ఉపేక్షించకుండా చర్యలు చేపట్టాలని, వారు ఏ పార్టీకి చెందిన వారైనా సరే, ఆఖరికి తమ పార్టీ వారు అయినా కూడా ఎటువంటి పక్షపాతం చూపించకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. జగన్ పాలనలో వైసీపీ నాయకులు దాడులు చేసి తిరిగి బాధితుల మీదే కేసులు పెట్టి పాలన కొనసాగించారు అని, కాని కూటమి ప్రభుత్వం అటువంటి సిగ్గు మాలిన పనులు చేయకుండా పారదర్శకంగా పరిపాలన అందించాలని లక్ష్యంతో ముందుకు వెళుతుందని తెలిపారు. దెందులూరు నియోజకవర్గ పరిధిలోనీ గ్రామాల్లో ఎక్కడ ఎలాంటి శాంతి భద్రతల విఘాతం కలగకుండా పోలీసులు తమ విధి నిర్వహణ చేయడానికి వారికి పూర్తి స్వేచ్ఛని ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా గాయపడిన తమ గ్రామ యువకుల కోసం హుటాహుటిన తరలి వచ్చి, వారిపై ఎంతో అభిమానాన్ని చూపి అండగా నిలిచిన ఎమ్మెల్యే ప్రభాకర్ కి రాయనపాలెం గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆగిరిపల్లి పి హెచ్ సి సందర్శించిన డా'షోబా



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్**: సెషన్ డియో డా.షోబా శనివారం ఆగిరిపల్లి ప్రభుత్వ వైద్యశాలను సందర్శించారు.ఈ సందర్భంగా సిబ్బంది హాజరు,ఒపీ ఫార్మసీ, కోల్డ్ చైన్ సిస్టమ్స్ పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారి వద్ద నుండి కొంత సమాచారం తీసుకున్నారు. సిబ్బందిల ప్రాముఖ్యతకు సంబంధించి కొన్ని విలువైన సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా సిబ్బంది తో మాట్లాడుతూ రోగులతో సమయ స్ఫూర్తి ఉండాలని,రోగి సంరక్షణ, సంతృప్తిగా ఉండే విధముగా చూడాలని,ఏ ఎన్ సి సంరక్షణ,రోగనిరోధక సేవలు పిహెచ్‌సి పారిశుధ్యం సమయం లో నివేదికల అనంతరం అప్‌లోడ్ సమయంలో స్టాఫ్ యూనిఫాం,పిహెచ్‌సి డెలివరీల మెరుగుదల తదితర విషయాలు సిబ్బందితో సమీక్షించారు.ఆగిరిపల్లి 1 ఏ డబ్ల్యూ సి హరిజాన్వాడాలో ఇమ్యునైజేషన్ సెషన్‌ను కూడా సందర్శించారు.పారిశుధ్యం సెషన్ సైట్‌లో సిబ్బందికి సామర్థ్యం పెంపొందించడానికి ఇచ్చిన విలువైన ఇన్‌పుట్‌లు,సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యధికారులు, ఆశా వర్క్స్, ఏఎన్ ఎం లు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి





**– కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ ప్రాజెక్ట్ అధికారి రిషబ్ చతుర్వేది వెల్లడి**

**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్** : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గిరిజనులకు అవగాహన ఈ పథకాలు గిరిజన లందరికీ అందే విధంగా చూడాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ ప్రాజెక్ట్ అధికారి రిషబ్ చతుర్వేది తెలియజేశారు. బుట్టాయిగూడెం మండలంలోని మంజులూరు పోలవరం మండలాలలోని చింతపల్లి, కల్లుమామిడి గ్రామాలలో గిరిజనులకు శనివారం గ్రామ సభలు నిర్వహించారు.గ్రామాల్లోని కుళాయిలో మంచి నీటిని తాగి పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రాజెక్ట్ అధికారి రిషబ్ చతుర్వేది మాట్లాడుతూ అర్హులైన పేద గిరిజనులకు ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు అందించే బాధ్యత జిల్లా అధికారులపై ఉందని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం జన్మన్ అభియాన్ కార్యక్రమం ద్వారా గిరిజనులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజనులకు అవగాహన కల్పించేందుకు జూన్ 15 నుంచి 30 వరకు జిల్లాలో జరుగుతున్న దార్తి ఆభ జనజాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్ అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.గిరిజన లబ్ధిదారులందరినీ వారికి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఐటిడిఏ కార్యాలయంలో జిల్లా అధికారులతో పీఎం జన్మన్ పథకం పై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాములు నాయక్,తహసిల్దార్ చలపతిరావు,ఎంపీడీవో కుంజా జ్యోతి,ఐసిడిఎస్ పిఓ పద్మావతి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## క్షీరా రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి రామానాయుడు



**పాలకొల్లు,మేజర్ న్యూస్** : శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారిని మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు దర్శించుకున్నారు. శనివారం దేవస్థానం, కు విచ్చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఒక సంవత్సరం కాలం అయినందున,ఈ సంవత్సరం కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు నూతనముగా ప్రవేశ పెట్టిన పూజలు ఇతర కార్యక్రమాలు, స్వామివారిని అధిక సంఖ్యలో దర్శనములు చేసుకొనుట వీటన్నిటికీ నీటి పారుదల శాఖ మంత్రి ని ఆలయ ముఖ్య అర్చకులు, అభిషేక పండితులు దీవించి స్వామివారి కరుణాకటాక్షములు ఎల్లవేళలా వారికి తోడు, నీడగా ఉండాలని ఆశీర్వదించారు.

## మార్టేరు - పెనుగొండ రోడ్డు లో వాహనాల రాకపోకలు ప్రారంభం



**పెనుమంట్ర, మేజర్ న్యూస్** : దాదాపు రెండు నెలల కాలం పాటు మూతపడ్డ మార్టేరు –పెనుగొండ రోడ్డులో శనివారం ఉదయం నుండి బస్సు, లారీ, చిన్న కారు వంటి వాహనాలు పరుగులు పెడుతున్నాయి.పెనుమంట్ర మండలంలోని మార్టేరు సమీపంలో ఉన్న నెగ్గిపూడి కెనాల్ కల్వర్ట్ నిర్మాణం, పెనుగొండ పెద్ద వంతెన రిపేరు పనులు పూర్తి అయిన నేపథ్యంలో అన్ని రకాల వాహనాలకు ఆర్ అండ్ బి శాఖ దారి వదిలింది.ఇప్పటి వరకు భీమవరం రావులపాలెం వైపు వెళ్లే వాహనాలు మార్టేరు సెంటర్ మీదుగా ఆచంట సిద్ధాంతం వైపు, విజయవాడ,నిడదవోలు, తణుకు వైపు వెళ్లే వాహనాలు మార్టేరు మీదుగా ఆలమూరు, ఇరగవరం వైపు నడవడం తో ప్రయాణీకులు, వాహనాల డ్రైవర్లుతీవ్రంగా ఇబ్బంది పడ్డారు.ప్రస్తుతం వారంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

**– మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు విస్తరణ**



**ఏలూరు,మేజర్ న్యూస్** : ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ సేవలను సోమవారం ఈ నెల 30వ తేదీన మండల,డివిజనల్,మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి యథావిధిగా పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించ బడుతున్నారు.

ఇప్పటి వరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది.ఇది ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చు.అలాగే, ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్: https://meekosam.ap.gov.in ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే,1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చ న్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.

# ముద్దాయి లకు సత్వరమే శిక్షపడేలా చర్యలు






**పోలీసు అధికారులకు, కోర్టు కానిస్టేబుల్‌లకు ఏఎస్పీ ఆదేశాలు**

**ఏలూరు,మేజర్‌న్యూస్‌** :జిల్లాఎస్పీ కె.ప్రతాప్‌శివకిషోర్‌ ఆదేశాలపై ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు శనివారం జిల్లాలో ఉన్న ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు, పోలవరం సబ్ డివిజన్ ప్రాంతాలకు చెందిన ఎస్సైలు, ఇన్స్పెక్టర్లు అన్ని పోలీస్ స్టేషన్ లలో కోర్టు కానిస్టేబుల్ లతో ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో గల సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.లి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ అధికారులు, కోర్టు కానిస్టేబుల్ విధి నిర్వహణ చాలా ప్రముఖమైనది, కోరు లో విచారణలో ఉన్న అన్ని కేసులకు సంబంధించి విచారణ విషయాలపై అధికారులను అడిగి తెలుసుకుని సదరు కేసు లలో సాక్షులను సకాలములో కోర్టు వారి ఎదుట ప్రవేశ హాజరు పరిచి ముద్దాయి లకు శిక్ష విధించేలాగా అధికారులకు పలు సూచనలు సలహాలు ఆదేశాలు ఇచ్చారు. అధికారులు కేసు నమోదు చేసిన వెంటనే సదరు కేసు లలో దర్యాప్తు ను పూర్తి చేసి ఛార్జ్ షీట్ ను కోర్టులో ఫైల్ చేసిన తర్వాత ముద్దాయి కి శిక్ష పడుట లో ప్రముఖమైనటు వంటి పాత్ర గురుతరమైనటువంటి బాధ్యత పోలీస్ అధికారులు, కోర్టు కానిస్టేబుల్ పై ఉన్నదని తెలిపారు.ఏలూరు జిల్లాలో ఎవరైనా నేరస్థుడు నేరం చేయాలంటే వెన్నులో వణుకు పుట్టే విధముగా కోర్టు లో ముద్దాయి లకు శిక్షలు పడే విధముగా కోర్టు కానిస్టేబుల్ విధి నిర్వహణ చేయాలని అన్నారు.

ఒక కేసులో ముద్దాయి శిక్ష నుంచి తప్పించు కుంటే అది సమాజానికి చెడు చేస్తుందని,కోర్టులో ముద్దాయి లకు శిక్ష పడుట కొరకు సాక్షులను సకాలంలో కోర్టు వారి ఎదుట హాజరు పరిచి ముద్దాయి లకు శిక్ష పడేలగ, బాధితులు మెచ్చే లాగా ముద్దాయిలు భయపడేలాగా కోర్ట్ కానిస్టేబుల్ విధి నిర్వహణ చేయాలని ఏఎస్పీ సూచించారు.

ఉద్యోగ నిర్వహణలో ఎవరైనా అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఉద్యోగ నిర్వహణలో ప్రతిభ కనబరిచిన కోర్టు కానిస్టేబుల్ లకు నగదు, ప్రశంసా పత్రంతో సత్కరిస్తామని తెలిపారు. కోర్టులో జరిగిన రోజు వారి కార్యక్రమాలను దాక్యుమెంట్ రూపంలో ఎప్పటి కప్పుడు ఉన్నతాధికారులు తెలియపరచాలని,కోర్ట్‌కానిస్టేబుల్‌లకు తగిన సూచనలు, సలహాలు ఆదేశాలు ఇచ్చిన జిల్లాఅదనపు ఎస్పీఅడ్మిన్.ఈ కార్యక్రమములో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు , డిసిఆర్‌బి ఎస్‌ఐ రాజా రెడ్డి, జిల్లా కోర్టు మానిటరింగ్ సెల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కూర్మావతారం అలంకరణలో జగన్నాథుడు



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్‌:** చిన్న వెంకన్న ఆలయానికి ఉప ఆలయమైన శ్రీ సంతాన వేణుగోపాల జగన్నాథ స్వామి వారి ఆలయంలో శ్రీ జగన్నాథ స్వామి వారి రథోత్సవములు శ్రీ వైఖానస ఆగమ విధిగా దశావతారాలలో భాగముగా రెండవ రోజు స్వామివారు కూర్మావతార అలంకరణలోభక్తులకు దర్శనభాగ్యాన్ని కల్పించారు.స్వామివారిని దర్శించుకుని భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ఏజెన్సీలో కనీస సౌకర్యాలు వేగవంతం చేయాలి

**– కేంద్ర గిరిజన వ్యవహారాల అధికారి రిషబ్ చతుర్వేది**



**ఏలూరు,మేజర్ న్యూస్** : కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రాజెక్ట్ అధికారి రిషబ్ చతుర్వేది జిల్లాలోని పోలవరం, బుట్టాయిగూడెం మండలాల్లోని మారుమూల గిరిజన ప్రాంతాలలో పర్యటించి జనభాగిదారి అభియాన్, పి.ఎం.జన్ మన్ కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలలో పాల్గొన్నారు.అనంతరం శనివారం సాయంత్రం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్విని మర్యాద పూర్వకంగా కలిసి, పూలమొక్కను అందించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి రిషబ్ చతుర్వేది జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో తమ పర్యటనను కలెక్టర్ తెలియజేసారు. ఈ సందర్భంగా రిషబ్ చతుర్వేది మాట్లాడుతూ జిల్లాలోని బుట్టాయిగూడెం మండలం ముంజులూరు,పులి రాముడుగూడెం, చింతపల్లి గ్రామాల్లో శనివారం పర్యటించి,ఆ గ్రామాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నామన్నారు. ముంజులూరు గ్రామంలోని ప్రజలు పులిరాముడుగూడెం నుండి ముంజులూరుకు రోడ్డు సౌకర్యం,పి.ఎం.జన్ మన్ కార్యక్రమంలో నిర్మిస్తున్న గృహాలు వేగవంతం చేయాలని,మెడికల్ సబ్ సెంటర్ భవనానికి మరమ్మత్తులు చేయించాలని,ఆయా గ్రామాలలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని కోరారన్నారు.చింతపల్లి గ్రామంలోని ప్రజలు తమకు త్రాగునీటి అదనపు ఓ.హెచ్.ఎస్.ఆర్. కావాలని, గ్రామంలో అంతర్గత రహదారులు, పులిరాముడుగూడెం నుండి చింతపల్లికి రోడ్డు సౌకర్యం,వీధి లైట్లు,ఆయుష్మాన్ భరత్ కార్డులు, ఎల్.ఎన్.డి. పేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా మెరుగైన వైద్యసేవలు, సోలార్ వీధి లైట్లు ఏర్పాటుచేయాలని కోరారన్నారు. బుట్టాయిగూడెం మండలంలోని కలు ృమామిడి గ్రామంలో పర్యటించి మల్టీపర్పస్ సెంటర్, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించామని, అక్కడ గిరిజనులు అంగన్వాడీ కేంద్రాన్ని మల్టీపర్పస్ సెంటర్ కు మార్చాలని కోరారన్నారు. అనంతరం ఈ సమస్యలపై కోట రామచంద్రాపురంలోని ఐ.టి.డి.ఎ.లో సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి, గిరిజనుల తెలియజేసిన సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించామని ప్రాజెక్ట్ అధికారి రిషబ్ చతుర్వేది కలెక్టర్ వెట్రిసెల్వికి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ గిరిజనులు సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలపై,గిరిజనులకు రాజ్యాంగం కల్పిస్తున్న హక్కులపై గిరిజనులకు అవగాహన కలిగించేందుకు ఈనెల 16వ తేదీ నుండి 30వ తేదీ తేదీ వరకు అన్ని గిరిజన గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించామన్నారు. గిరిజనులకు ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు,పిఎం కిసాన్,వృద్ధాప్య,వితంతు పెన్షన్ లు జన్‌ధన్ అకౌంట్లను ప్రారంభం, గిరిజనులకు గృహాలు,గిరిజన ప్రాంతాలలో వారికి అవసరమైన మౌలిక సదుపాయాలైన రోడ్లు,త్రాగునీరు, తదితర సౌకర్యాల కల్పన,గిరిజనుల సామజిక, ఆర్థిక అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలు అమలు జరిగేలా సంబంధిత తహసీల్దార్లు, ఎంపిడిఓలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. పి.ఎం. జన్ మన్ ,ధార్తి అభ జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభయాన్–2025 పథకాలను అర్హులైన గిరిజనులు సద్వినియోగం చేసుకునేందుకు జిల్లాలోని 132 గిరిజన గ్రామాలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. గిరిజనులు తెలియజేసిన సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యేలా చూస్తానని చెప్పారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి రిషబ్ చతుర్వేదికి జ్ఞాపికను కలెక్టర్ వెట్రిసెల్వి అందజేశారు.

## నేడు చించినాడలో అమరవీరుల వర్ధంతిసభ



**యలమంచిలి,మేజర్ న్యూస్** : మండలంలోని చించినాడ అమరవీరుల స్తూపం వద్ద ఆదివారం అమరుల వర్ధంతి సభను నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కార్యదర్శి కానేటి బాలరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.బాలరాం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం,జిల్లా కార్యదర్శి జె.ఎన్ వి గోపాలన్ తదితర నేతలు హాజరుకానున్నట్లు తెలిపారు. పార్టీ సభ్యులు సానుభూతి పరులు అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని బాలరాజు కోరారు.

## లేసు అల్లిక మహిళలకు టూల్ కిట్స్ అందించిన విప్ నాయకర్



**మొగల్తూరు, మేజర్ న్యూస్** : మండలం లోని రామన్నపాలెం పంచాయతీ ఆఫీస్ వద్ద , లేసు అల్లే మహిళలకు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ద్వారా ఇంప్రూవ్డ్ టూల్ కిట్స్ అందించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమం హస్తక ళల అభివృద్ధి కమిషనర్,కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ వారి ఆర్థిక సహకారము తో అపిటికో లిమిటెడ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్య క్రమములో రామన్నపాలెం గ్రామానికి చెందిన 50 మంది యస్ సి లేసు హస్త కళాకారులకు ఇంప్రూవ్డ్ టూల్ కిట్స్,పేరుపాలెం, కొత్తోట, కాళీపట్నం,కేపీ పాలెం లేసు హస్త కళాకారులకు 60 మందికి సర్టిఫికెట్స్ అందించారు. బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ ఈ మెషిన్లు ఉపయోగించుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలి అని అన్నారు.హస్త కళాకారులకు అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్న అభివృద్ధి కమిషనర్ హస్త కళలు,కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ,న్యూఢిల్లీ వారిని అభినందించారు. అసిస్టెంట్ డైరెక్టర్ హస్తకళలు, కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ మాట్లాడుతూ హస్త కళాకారులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో, రామన్నపాలెం సర్పంచ్ బందెల ఎలిశా,పీడీ సుధీర్ కుమార్,ఆకన చంద్రశేఖర్ ,వలవల నాని,మైల వసంతరావు, వాతడి కనకరాజు,నిప్పులేటి తారక రామారావు,అయితం చిన్ని, పిప్పల సత్య,జనసేన, టిడిపి,బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జి పరీక్షలకు టాలెంట్ టెస్ట్



**ఇరగవరం,మేజర్ న్యూస్** : తణుకు బార్ అసోసియేషన్ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జ్ పరీక్షలకు టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు ఐ.ఎ.ఎల్ నాయకులు ఏలూరి అశోక్ కుమార్ చెప్పారు. జె.ఎ.జె మోడల్ పేపర్ ఆధారంగా ఈ పరీక్ష నిర్వహించినట్లు చెప్పారు. ఈ టెస్ట్‌లో మొదటిస్థానంలో వెన్నాపు సుష్మశ్రీ, రెండోస్థానంలో లక్ష్మి దుర్గ, మూడోవ స్థానంలో దుర్గాభవాని లు ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు.పరీక్ష పర్యవేక్షకులుగా న్యాయవాది షేక్ మోతి వ్యవహరించారు. పరీక్షకు అధికసంఖ్యలో జూనియర్ న్యాయవాదులు హాజరైనట్లు చెప్పారు. అత్యంత ప్రతిభ కనబర్చిన న్యాయవాదులను బార్ అసోసియేషన్ అధ్యక్షులు సూరంపూడి కామేష్, కార్యదర్శి చోడే గోపి, ఆకాశపు బాలరాజు, అడబాల దుర్గాప్రశాంతి, రవి సిన్హా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని దోపిడీ చేసిన జగన్



## రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్:** ఒక్క చాన్స్ ఇచ్చిన ప్రజలపై ఐదేళ్లపాటు ఉక్కు పాదం మోపి, ఒక చేత్తో సంక్షేమ బటన్లు నొక్కుతూ మరో చేత్తో రాష్ట్రాన్ని విచ్చలవిడిగా దోపిడీ చేసిన ఘనుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అనిరాష్ట్ర విప్‌బొలిశెట్టి శ్రీనివాస్‌అన్నారు. తాడేపల్లిగూడెం రూరల్ మండలం కొండ్రుప్రోలు గ్రామంలో జలజీవన్ మిషన్ పథకం కింద 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించబోయే వాటర్ ట్యాంక్ నకు శనివారం ఆయన శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ జగన్ అవినీతిపరుడని తెలిసీ పీఠమెక్కించినందుకు జగన్ రాష్ట్రమంతటా అరాచకాన్ని పండించిన అవినీతి రాజకీయ జలగ గా చరిత్ర కెక్కాడు అన్నారు. చేసింది ఏమీ లేక ప్రజల వద్దకు వెళ్లడానికి ముఖం చెల్లక పరదాలమాటున పయనించిన పరదాల రాజా జగన్ అన్నారు. ప్రజలు బటన్ నొక్కుళ్లకు దండంపెట్టి మరీ ఆయన పార్టీని ఇంటికి సాగనంపారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో సంవత్సరకాలంలోఅనేక ప్రభుత్వ పనులను ప్రారంభిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వ అసమర్ధత వలన జల జీవన్ మిషన్ నిధులు దుర్వినియోగం అయ్యాయని పూర్తిస్థాయి పనులు నిర్వహించలేని అన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ వినతి మేరకు మరో రెండు సంవత్సరాలు జల్ జీవన్ మిషన్ నిధులను పొడిగించారని తెలిపారు. అందులో భాగంగా నియోజకవర్గంలో పెంటపాడులో 8గ్రామాలు,రూరల్ మండలంలో రెండు గ్రామాలు వెరసి 10గ్రామాలలో వాటర్ ట్యాంకుల నిర్మాణాలను శంకుస్థాపన చేసి అతి త్వరలో పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. అభివృద్ధికి పెట్టింది పేరుగా కూటమి పాలన కొనసాగుతుందని కక్షలు ప్రతీకారాలు తమ ప్రభుత్వానికి తెలియవని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, భవనాలు, ఇతర కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల బాబ్జి, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ, కొండ్రుప్రోలు గ్రామ జనసేన పార్టీ నాయకులు జాన నాగరాజు, ఉప్పలపాటి బాబురావు జనసేన పార్టీ నాయకులు అడప ప్రసాద్, పుల్లా బాబి,వర్తనపల్లి కాశి,అడబాలనారాయణమూర్తి,పాలూరి వెంకటేశ్వరరావు, అడ్డగర్ల సూరి,శ్రీఅడబాలమురళి,బైనపాలెపు ముఖేష్,కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వృద్ధుల కళ్లల్లో ఆనందం



**పాలకోడేరు,మేజర్‌న్యూస్:**కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో వృద్ధుల, దివ్యాంగుల కళ్లల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. జగన్ హయాం ఏఒక్క రోజు కూడా ఇంటింటికీ తిరుగుతు న్నాయో లేదో జగన్ ప్రభుత్వం ఏ నాడు ఆరా తీయలేదు.

షాపుల్లో పంపిణి నీ వీధుల్లోకి తీసుకు రావడంతో, ఎండా వానకు తడుస్తూ నడి రోడ్డుపై సరుకు తీసుకోవాల్సి వచ్చేది .కూటమి ప్రభుత్వం రాకతో వాహనాలను రద్దు చేసి, వృద్ధులకు, దివ్యాంగులకు ఇళ్ల వద్దనే సరుకు అందించాలని అందుకు తదనుగుణంగా ఏర్పాట్లు చేసింది. దాంతో వాహనాలు ద్వారా కూడా అందనిసేవలు మాఇళ్ల వద్దకే అందుతున్నా యని వృద్ధులు, దివ్యాంగులు ఎంతో సంబరపడుతున్నారు..

రేషన్ డీలర్ లే స్వయంగా ఇంటింటికీ వెళ్లి వేలి ముద్రలు వేయించుకుని బియ్యం, పంచదార చేతిలో పెడుతుంటే పట్టరాని సంతోషంతో దీవిస్తున్నారు. కాగా జూలై నెల కు సంబంధించి రేషన్ ను 26 వ తేదీ నుంచే పంపిణి ప్రారంభించారు. ఈ మేరకు గురువారం మొదటి రోజున జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి పాలకోడేరు మండలం లోని గరగపర్రు వెళ్ళి ఇంటింటికీ రేషన్ పంపిణి ను స్వయంగా పర్యవేక్షించి, సంతృప్తి వ్యక్తం చేశారు.

## పవిత్రోత్సవాలకు

# రూ.2లక్షల విరాళం



**ద్వారకా తిరుమల,మేజర్‌న్యూస్:** పవిత్ర పుణ్యక్షేత్ర మైన చిన్న వెంకన్న ఆలయంలో సంవత్సర కాలంలో తెలిసి తెలియక చేసిన తప్పులు సంప్రోక్షణ నిమిత్తం శ్రావణ శుద్ధ త్రయోదశి నుండి బహుళ భాగ్యము వరకు నిర్వహించు పవిత్ర ఉత్సవాలు ఖర్చులు నిమిత్తం భీమవరం వాస్తవ్యులు జి..వి.ఎస్.ఎస్.వి సోమరాజు వారి తండ్రి గొట్టుముక్కల భీమరాజు పేరున ఆలయ ఆఫీసులో సిబ్బందికి రెండు లక్షల యూనియన్ బ్యాంక్ చెక్కును సమర్పించారు. వారికి ఆలయ ఏఈఓ నటరాజరావు బాండ్ పత్రాలను స్వామివారి ప్రసాదాలను అందించి ప్రత్యేక దర్శన ఏర్పాట్లను చేసి అభినందనలు తెలిపారు.

# మహిళా కళాశాల సిబ్బందిపై సెక్యూరిటీ అసభ్య ప్రవర్తన

## శక్తి యాప్‌లో ఫిర్యాదు

**నర్సాపురం,మేజర్‌న్యూస్** : స్థానిక బిజిబిఎస్ మహిళ కళాశాలలో అధ్యాపకులుగా కొంతమంది 20 18 సంవత్సరం నుండి పనిచేస్తున్నారు. గంగా లక్ష్మి ని కళాశాల కరస్పాండెంట్ నూలి వెంకటనారాయణ రావు వేధిస్తున్నారని గతంలో ఫిర్యాదు చేశారు. ఆమెకు మద్దతుగా టిఎల్ఎస్ మనోహరి,పి ఝాన్సీ లక్ష్మీ కుమారి, వి గంగా లక్ష్మి, ఓజ్యోతిలు నిలిచారని అక్కసుతోటి వీరి నలుగురిని సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు. కళాశాల గేట్లకు తాళాలు వేయించి వీరిని గెంటివేసి మానసిక క్షోభకు గురి చేస్తే వేదన భరించలేక కళాశాల గేటు ముందు నిరసన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. కాగా శనివారం నిరసన తెలుపుతున్న మహిళా సిబ్బందిపై ఇటీవల సెక్యూరిటీ గార్డ్ గా నియమితులైన మూర్తి అనే వ్యక్తి మద్యం సేవించి, సిగరెట్ కాలుస్తూ నిరసన తెలుపుతున్న మహిళా సిబ్బందిపై పొగ ఊదిదురుసుగా ప్రవర్తించారని ఆరోపిస్తున్నారు. దీనిపై శక్తి యాప్ లో ఫిర్యాదు చేసినట్టు వారు తెలిపారు. మేనేజ్మెంట్ వారు అందరూ కళాశాలకు వచ్చి తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. మహిళలను ఫోటోలు తీ స్తూ యాజమాన్యం ఫోటోలు తీయమన్నదని వారిపై దురుసుగా ప్రవర్తించినట్లు తెలిపారు.

వికలాంగురాలనే కనికరం కూడా లేకుండా వీరవల్లి గంగా లక్ష్మిని త్రోసి



వేసినట్లు తెలిపింది.దౌర్జన్యం, రౌడీయిజం చేస్తున్నటువంటి కరస్పాండెంట్ మీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. శక్తి యాప్లో ఫిర్యాదు నమోదు చేయగా పోలీసు వారు వచ్చి రాసుకొని వెళ్లారని,కావున కాలేజీ యాజమాన్యం ప్రెసిడెంట్, సెక్రటరీ ట్రెజరర్, గవర్నింగ్ బాడీ, జనరల్ బాడీ మెంబర్స్ అందరూ కళాశాలకు వద్దకు వచ్చి తమకు న్యాయం చేయాలని న్యాయం జరిగే వరకు కూడా పోరాటం చేస్తామని తెలిపారు.

## ఉపకారాగారాన్ని సందర్శించిన ఉమ్మడి జిల్లాల ప్రధాన న్యాయమూర్తి



**నరసాపురం,మేజర్‌న్యూస్** :ఉమ్మడి జిల్లాల ప్రధాన జిల్లా న్యాయమూర్తి చైర్మన్ ఎస్. శ్రీదేవి శనివారం ఉప కారాగారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి, నిందితుల కేసు వివరాలు, వారికి అందిస్తున్న ఆహార పదార్థాలు, మంచినీటి సౌకర్యాలు,అనారోగ్యంగా ఉన్నవారికిఅందించే వైద్య సదుపాయా లు, ముద్దాయిలను అడిగి తెలుసుకున్నారు. జైల్ ప్రాంగణంలో ఉన్న ఉచిత న్యాయ సహాయ కేంద్రాన్ని అవసరమైన వారు ఉపయోగించుకోవాలని తెలిపారు. శిక్ష పడిన ముద్దాయిలు కూడా ఉచిత న్యాయ సహాయం పొంది అప్పీల్‌కి వెళ్ళే అవకాశం ఉందని తెలిపారు. వంటశాల ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, ఆహార పదార్థాలు రుచికరంగా ఉండాలని జైల్ అధికారికి సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శికె. రత్న ప్రసాద్, నర్సాపురం సీనియర్ సివిల్ జడ్జి జి . గంగరాజు, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్‌డివిజన్) ఆర్.వరలక్ష్మి,ఉపకారాగారం పర్యవేక్షణాధి-ారి టి.అప్పారావు, జైల్‌సిబ్బంది,ప్యానల్ న్యాయవాదులు చిట్టి పద్మజ,సి.హెచ్. వెంకటేశ్వరరావు, పి.ఎల్.వి ప్రతిభ రాజీ,భీమవరం కోర్టు ఉచిత న్యాయ సలహా దారులు డి.రవికిరణ్, కె.జ్యోతి,బి.సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గుండుగొలనుకు బదిలీ అయిన లైబ్రేరియన్ పాపకు సత్కారం



**ద్వారాకతిరుమల,మేజర్ న్యూస్:** శాఖాగ్రంథాలయంలో లైబ్రరియన్‌గా విధులు నిర్వహిస్తున్న గుర్రం బంగారు పాప జిల్లా అంతర్గత బదిలీలు లో భాగంగా గుండుగొలను శాఖా గ్రంథాలయంకు బదిలీఅవ్వడంజరిగింది. ఈ కార్యక్రమంలో ఆవిడను దుస్సాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సచివాలయ మహిళా పోలీస్ పి.లక్ష్మీ సుజన,లైబ్రరీ హెల్పర్ బట్టు మణి, సిఆర్ఎం పి అశోక్, ద్వారక తిరుమల నూతన శాఖా గ్రంథాలయఅధికారి యన్.సిహెచ్. రామకృష్ణ,మరియు మహిళలు పాల్గొన్నారు.

## కాలువ పూడికతీత పనులను ప్రారంభించిన విప్ నాయకర్



**నరసాపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని సాగునీటి సరఫరా మెరుగుపరిచేందుకు సీతారామపురం నుండి ఎల్బీచర్ల వరకు ఉన్న రామన్న పాలెం కాలువలో ఎర్త్ వర్క్ (పూడిక తీత) పనులు ప్రారంభమయ్యాయి. సుమారు 5కిలోమీటర్ల మేర చేపట్టిన ఈ పనులకు రూ. 7.6 లక్షలు ఖర్చు చేయనున్నారు. ఈ పనులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్‌బొమ్మిడినాయకర్ శనివారం కొబ్బరి కాయకొట్టి ప్రారంభించారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ, "ఈ కాలువ పునరుద్ధరణ ద్వారాపై ప్రాంతాల నుంచి దిగువ ప్రాంతాల వరకు సాగునీరు వెళుతుందన్నారు. ఎల్బీచర్ల వద్ద మూడున్నర కిలోమీటర్ల వరకు చిన్న చిన్న కాలువల ద్వారా నీటి ప్రవాహం అందజేసి రైతులు వరి పంట సాగు చేయగలుగుతారు" అని తెలిపారు. రైతులకు సాగునీరు నిరంతరంగా అందేలా చేసి వారి జీవన ప్రమాణాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా ముందడుగు వేస్తున్నామని ఎమ్మెల్యే నాయకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డెల్టా వైస్ చైర్మన్ గుబ్బల మారాజు, ఆకన చంద్రశేఖర్, బందెల రవీంద్ర, వట్టిప్రోలు సతీష్, పులి భుజంగరావు, ఇంటి మురళి తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్, యూత్ రెడ్ క్రాస్ గ్రూప్‌లలో విద్యార్థులు సభ్యత్వం తీసుకోవాలి



సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

**భీమవరం, మేజర్ న్యూస్** : జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి శనివారం పశ్చిమగోదావరి జిల్లా జూనియర్, యూత్ రెడ్ క్రాస్ గ్రూపు నిర్వహించే సేవ కార్యక్రమాలు, సభ్యత్వ నమోదు పై జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు, కళాశాలల ప్రిన్సిపాల్ తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, ఇంజనీరింగ్, డెంటల్ మరియు అన్ని విద్యాసంస్థలలో జూనియర్, యూత్ రెడ్ క్రాస్ గ్రూపులు ఏర్పాటు చేసి విద్యార్థిని, విద్యార్థులు అందరినీ సభ్యులుగా చేర్చి వారందరినీ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యులను చేయాలన్నారు. తద్వారా వారిలో సామాజిక స్పృహ కలిగి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుంటారన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తహసిల్దారులు, ఎంపీడీవోలు, మండల స్థాయి అధికారులు సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. మండల విద్యాశాఖ అధికారి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారన్నారు. సత్వరమే సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తిచేసి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సన్నద్ధత చేయాలన్నారు. జూనియర్,యూత్ రెడ్ క్రాస్ చేపట్టే సహాయ కార్యక్రమాల ద్వారా పశ్చిమగోదావరి జిల్లా, రాష్ట్రంలో ప్రథమంగా ఉండే విధంగా సంబంధిత అధికారులు, విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శివరామ బద్రిరాజు మాట్లాడుతూ రెడ్ క్రాస్ చేపట్టే కార్యక్రమాలను మండల విద్యాశాఖ అధికారులకు వివరించారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఫస్ట్ ఎయిడ్, సిపిఆర్, ప్రకృతి వైపరీత్యాల సమయంలో చేపట్టే సహాయ కార్యక్రమాలపై శిక్షణ కార్యక్రమం చేపడతామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శివరామ భద్రిరాజు, జిల్లాలోని అన్ని మండల విద్యాశాఖ అధికారులు, కళాశాలల, పాఠశాలల ప్రిన్సిపల్స్, హెడ్మాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మహా న్యూస్ ఛానల్ పై జరిగిన దాడిని ఖండించిన అప్పల నాయుడు



**ఏలూరు,మేజర్‌న్యూస్** : మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై హైదరాబాదులో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల మీడియా ఛానల్ మహా న్యూస్ ప్రధాన కార్యాలయం పై జరిగిన దాడిని ఖండిస్తున్నామన్నారు. హైదరాబాదులోని మహా ఛానల్ కార్యాలయం పై బిఆర్ఎస్ గూండాలు దాడి చేసి విధ్వంసం సృష్టించడం అత్యంత దారుణమన్నారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి దాడులకు చోటు లేదు. బెదిరింపులు, దాడులతో మీడియాను కట్టడి చేయాలనే ఆలోచన మంచిది కాదు. ఈరోజు జరిగింది కేవలం ఒక మీడియా సంస్థపై దాడి కాదు, ఇది వ్యక్తిపరిచే హక్కుపై, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి. మీడియాలో ప్రసారమయ్యే, ప్రచురితమయ్యే వార్తలు కథనాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేసే విధానం ఒకటి ఉంటుంది. ఇందుకు భిన్నంగా బీఆర్ఎస్ గూండాలు దాడులకు పాల్పడటం సమంజసం కాదన్నారు. మహా న్యూస్ ఛానల్ కార్యాలయం పై దాడులకు పాల్పడి ఆస్తిని ధ్వంసం చేయడం అత్యంత నీచమైన చర్య అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి దాడులకు అసలు స్థానం లేదన్నారు. ఈ దాడికి కారకులైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ తరపున విజ్ఞప్తి చేశారు.

# పంచాయతీ కార్యదర్శుల ఆందోళన





**ఏలూరు, మేజర్ న్యూస్**: ఏలూరులో గ్రామ పంచాయతీ కార్యదర్శులు రోడ్డెక్కారు. పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి మధ్య విధులు పరమైన సమన్వయం కుదరక చాలా కాలంగా ఒకే గొడుగు కింద ఇష్టం లేకపోయినా విధులునిర్వహిస్తు న్నారు. కొన్ని సమయాలలో సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యాల వల్ల పంచాయతీ కార్యదర్శుల పై జిల్లా అధికారులు క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఒకే వ్యవస్థలో పనిచేసున్నప్పటికీ సచివాలయ సిబ్బంది వేతనాలు పై డ్రాయింగ్ ఆఫీసర్ లుగా కార్యదర్శులు పనిచేస్తున్నారు. అంతేకాదు సచివాలయ సిబ్బంది విధి విధానాలను సమన్వయం చేసుకునే విధంగా ప్రభుత్వం కార్యదర్శులను, గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ కు కన్వీనర్ లుగా నియమించింది,. దీనితో గ్రామాలలో సచివాలయ సిబ్బంది కార్యదర్శుల చెప్పుచేతల్లో పనిచేయాల్సి ఉం ది,ఐతే కొన్ని కొన్ని సార్లు విధులు పరంగా సచివాలయ సిబ్బంది శాఖల పరంగా పరిపాలనలో నిమగ్నమై కార్యదర్శులకు అందుబాటులో ఉండటం లేదనే ఆరోపణలు కార్య దర్శుల్లో వెల్లువెత్తుతున్నాయి,దీనితో గ్రామాలలో కార్య దర్శులకు సచివాలయయ సిబ్బంది మధ్య పరిపాలన సవ్యంగా పొసగడం లేదు,ఈ పరిస్థితిని కార్యదర్శులు జీర్ణించుకోలేకపోతున్నారని ఒక విమర్శ వినిపిస్తుంది,దీనితో సచివాలయ సిబ్బంది సొంత శాఖల కు సంబంధించిన విధులలో ఉంది కార్య దర్శులకు అందుబాటులో లేక పోవడం,వల్ల ఆ ప్రభావం కార్యదర్శులు పై పడటం తో ఉన్నతాధికారు లుకార్యదర్శులను సస్పెండ్ చేస్తున్నారని కార్యదర్శులు ఆందోళన చెందుతున్నారు,ఈ ప్రభావంతోనే శనివారం పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది సమన్వయంతో ఇమడలేక కక్కలేక మింగలేక సతమౌతున్నారని అనుకుంటున్నారు, పంచాయతీ సచివాలయ శాఖల మధ్య కుదరని పరిపాలన పొత్తు పై నిరసిస్తూ ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు,ముందుగా ఫైర్ స్టేషన్ సెంటర్ లో మానవహారం నిర్వహించి సచివాలయం వద్దు పంచాయతీ ముద్దు అంటూ నినాదాలు చేశారు,అనంతరం కార్యదర్శులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ రూపొందించిన వినతి పత్రాలను జిల్లా కలెక్టర్ కి జిల్లా పంచాయతీ అధికారికి అందజేశారు,ఈ ధర్నాలో సుమారు 200 మంది కార్యదర్శులు పాల్గొన్నారు.

## సముద్రపు నాచు పెంపకంపై మత్స్యకార మహిళా సంఘాలకు అవగాహన కల్పించండి

### జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం, మేజర్‌న్యూస్** : జిల్లాలో మత్స్య శాఖ సంబంధించి 1100, కాల్ సెంటర్, పి జి ఆర్ ఎస్ లో పిటిషనర్లు పెట్టుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి జిల్లా మత్స్యశాఖ అధికారి మత్స్య శాఖ సహాయ సంచాలకులు ఎఫ్డిఓ లు తో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మత్స్య శాఖకు సంబంధించిన 1100, పీ జీ ఆర్ఎస్ లో పిటీషనర్ల నుండి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి జాప్యము లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. ఎఫ్ డి ఓ లు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పిటీషనర్ తో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకోవాలని సమస్య జటిలమైనదైతే ఎందుకు పరిష్కారం కావడం లేదు పిటీషనర్ కు వివరించాలి అన్నారు. సీ వీడ్ (సముద్రపు నాచు) పెంపకం కోసం నరసాపురం, మొగల్తూరు మత్స్యకార మహిళ సంఘాల వారికి శిక్షణ ఇచ్చి సివిడ్ పై అవగాహన కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మత్స్యశాఖ అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా మత్స్య శాఖ అధికారి ఆర్ వి ఎస్ ప్రసాదరావు, భీమవరం, నరసాపురం మత్స్య శాఖ సహాయ సంచాలకులు సిహెచ్ వెంకటేశ్వరరావు, ఎల్ ఎన్ రాజు, ఎఫ్ డి వో లు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నేత బొమ్మి రంగారావు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి





**ఏలూరు,మేజర్ న్యూస్**: అభ్యుదయ వాది సిపిఐ అభిమాని బొమ్మి రంగారావు ఆశయాలను, ఆదర్శాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని బికేయంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కొత్తపేట బొమ్మి రంగారావు స్మారక గ్రంథాలయం వద్ద బొమ్మి రంగారావు స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో 30వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఆయన చిత్రపటానికి రంగారావు తనయుడు ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షుడు బొమ్మ మురళి పూలమాలవేసి నివాళులర్పించారు. కొత్తపేట నరసింహ ప్రైమరీ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు బొమ్మి రంగారావు కుటుంబ సభ్యులు పుస్తకాలు,పెన్ను, పెన్సిల్,ఎరేజరుతో పాటు అంగన్వాడీ పిల్లలకు ఐరన్ స్టాండ్ ను బహుకరించారు.

ఈ సందర్భంగా బండి వెంకటేశ్వరరావు మరియు ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే మాట్లాడుతూ కొత్తపేటలో ఏఐవైఎఫ్ నిర్వహిస్తున్న గ్రంథాలయ అభివృద్ధికి బొమ్మి రంగారావు,పార్వతమ్మ వారి కుటుంబ సభ్యులు సహాయ సహకారాలు అందించడానికి వారు అభినందనలు తెలిపారు. బొమ్మి రంగారావు స్ఫూర్తితో గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి చేయుటకు ట్రస్ట్ బోర్డ్ సభ్యులు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆర్నేపల్లి మధు, బొమ్మి రంగారావు ట్రస్ట్ బోర్డ్ బాధ్యులు చింతల సూర్యనారాయణ, రెడ్డి నాగేశ్వరరావు, కొత్తల రాము, ఏఐటియుసి మరియు ప్రజాసంఘాల నాయకులు పుప్పాల కన్నబాబు, పోలా భాస్కర్, గేదెల నాగేశ్వరరావు,యర్రా వెంకటేశ్వర్లు,బి శేఖర్,అల్లు మూర్తి,రంగారావు కుమార్తె,అల్లుడు పాల్గొన్నారు.